క్లుప్తంగా

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు

మానవపాడు: మండలంలోని ఆరోగ్యకేంద్ర పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం ఆరోగ్యకేంద్ర సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలో నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మురుగు కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

మానవపాడు: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు. గురువారం మండలంలోని చంద్రశేఖర్‌నగర్, మానవపాడు, శ్రీనగర్, జల్లాపురం గ్రామాల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పంటపొలాల్లో మద్యం తాగి మందు సీసాలు పగులకొడితే, పంటపొలాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల్లో పరిమితికి మించి తరలించరాదని సూచించారు. రోడ్డు నింబంధనలు పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం గ్రామ కార్యదర్శి ఎన్నిక

అలంపూర్‌రూరల్: సీపీఎం లింగన్‌వాయి గ్రామ కార్యదర్శిగా జీకే ఈదన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు తెలిపారు. గురువారం మూడో గ్రామసభ మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన మూడెళ్ల పోరాటాన్ని సమీక్షించి భవిష్యత్‌లో చేయాల్సిన పోరాటాలను రూపకల్పన చేస్తామన్నారు. కార్యక్రమంలో నరసింహ, వెంకట్‌రాముడు, రహీం, బీచుపల్లి ఉన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన మౌనిక



రాజోళి: మండల కేంద్రానికి చెందిన రమేష్, మనెమ్మ దంపతుల వారి కుమార్తె మౌనిక నీట్ ఫలితాల్లో 477 మార్కులు సాధించి వికారాబాద్ ఎంబీబీఎస్ కాలేజీలో సీటు సంపాదించింది. దీంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆమెను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని గ్రామస్తులు పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు.

నేడు తాగునీటి సరఫరా నిలిపివేత

అయిజ: మున్సిపాలిటీలోని పాత బస్టాండ్ ప్రదేశం మొత్తం శుక్రవారం తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ లక్ష్మారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని పాత పోలీస్ స్టేషన్ భవనం వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అయ్యిందని, దానికి మరమ్మతు చేసి కాంక్రీట్ వేశారని తెలిపారు. దీంతో శుక్రవారం పాత బస్టాండ్ కాలనీలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లి: ఇటిక్యాల మండలంలోని చాగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అల్లబకాష్ తండ్రి గూడుసాబ్ అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు రుక్మాందర్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

108లో ప్రసవం



అలంపూర్: 108లో ఒక గర్భిణీ ప్రసవించింది. అలంపూర్ మండలం ఉట్కూరు గ్రామానికి చెందిన సువర్ణ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో అలంపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారు. అక్కడ వైద్యులు పరిశీలించి కర్నూల్ జనరల్ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. కుటుంబ సభ్యులు ఆమెను 108లో కర్నూల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మగబిడ్డను ప్రసవించింది. 108 టీఎంటీ శేఖర్, పైలెట్ దేవేంద్రలు డెలివరీ చేసినట్లు తెలిపారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు.



అయిజలో కాళికాదేవి ఆలయంలో స్వర్ణకవచలం కృతాదేవిగా అమ్మవారు



కిష్టాపురంలో బాలత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



శాంతినగర్‌లో బాలత్రిపుర సుందరిదేవిగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు



ఉండవెల్లి గాంధీనగర్ కాలనీలో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు, మహిళలు



మల్దకల్‌లో బాలత్రిపుర సుందరి దేవిగా వాసవీమాత

భక్తిశ్రద్ధలతో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

సాక్షి, నెట్‌వర్క్: అయిజ మున్సిపాలిటీలోని వివిధ కాలనీల్లో, మండలంలోని వివిధ గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాల్లోని దేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని కిష్టాపురంలో బాలత్రిపుర సుందరిగా, కాలమ్మపేటలో స్వర్ణకవచం కృతాదేవిగా దర్శనమిచ్చారు. కట్టకింది తమ్మప్ప స్వామి ఆలయంలో పెద్ద శేష వాహనంపై స్వామివారి ఉత్సవ విగ్రహం ఊరేగించారు.

■ వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్ కోయిల్‌దిన్నె రోడ్డు సమీపంలో అమ్మవారు బాల త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

■ ఉండవెల్లి మండలంలోని మండల కేంద్రం గాంధీ నగర్ కాలనీలో, అనుసూయమ్మ కాలనీలో, అంబేడ్కర్ బోర్డు కాలనీలో, కంచుపాడులో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద బాలత్రిపుర సుందరిదేవిగా అలంకరించారు.

■ మల్దకల్‌లో బాల త్రిపుర సుందరిదేవి, ఆదిశిలా క్షేత్రంలో బాలత్రిపుర సుందరిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

రాజోళిలో అంబాభవాని మాత ఆలయంలో అమ్మవారు బాలత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు.



శాంతినగర్‌లో బాలత్రిపుర సుందరిదేవికి సామూహిక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

■ ధరూరు మండల కేంద్రంలోని కాలికాదేవి ఆలయంలో బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు.

■ ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయం, ఎర్రవల్లి శివాంజనేయస్వామి ఆలయంలో బాల త్రిపుర సుందరిదేవి అలంకరణలో దుర్గా మాత భక్తులకు దర్శనమిచ్చారు.



అయిజలో కన్యక పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



ఉండవెల్లిలోలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు



ఉండవెల్లిలో ఊరేగింపుగా తీసుకు వస్తున్న అమ్మవారి విగ్రహం



ఆదిశిలా క్షేత్రంలో బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు

ఎఫ్‌డీసీ సర్వే ప్రారంభం



అయిజలో డిజిటల్ సర్వే చేస్తున్న అధికారులు



సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ రామచందర్

సాక్షి, నెట్‌వర్క్: అలంపూర్ మండలంలో ప్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు కింద ర్యాలంపాడును పైలెట్ ప్రాజెక్టు సర్వేను ఆర్డీఓ రామచందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

■ అయిజ మున్సిపాలిటీలోని 3వ వార్డును పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ లక్ష్మారెడ్డి మున్సిపల్ సిబ్బందితో సర్వే చేపట్టారు. తహసీల్దార్ జ్యోతి సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా 3వ వార్డులో ప్రతిరోజు 40 కుటుంబాల వివరాలను సేకరించాలని అధికారులు వెల్లడించారు. సర్వే పనులు సకాలంలో పూర్తిచేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆర్డీఓ రాయచందర్ ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జోగుళాంబ గద్వాల జిల్లాలోని మూడు ప్రాంతాలను ఎంపిక చేశారని, అయిజ మున్సిపాలిటీలోని 3వ వార్డు, కేటీదొడ్డి మండలంలోని మైలోని గడ్డ, అలంపూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ కింది ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ గిత్తల దేవరాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మూడేళ్లు గడిచినా.. బిల్లులు రాలే



చిన్నపోతులపాడులో క్రీడాప్రాంగణం(ఫైల్)

- ఎంబీలు పూర్తయిన డబ్బులు అందలే..
- ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మాజీ సర్పంచ్‌లు
- స్పందించని అధికారులు

మానవపాడు: గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలని గ్రామానికో క్రీడా ప్రాంగణం నిర్మించింది. క్రీడా ప్రాంగణాలు వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో సర్పంచ్‌లు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు. వారి పదవీ కాలం పూర్తి అయి నెలలు గడుస్తున్నా ఇంత వరకు బిల్లులు రాలేదు. ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నప్పటికీ తాము మాత్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాజీ సర్పంచ్‌లు వాపోతున్నారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు అందించాలని కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా..

మండలంలోని 17 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామ పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఒక్కో క్రీడా ప్రాంగణానికి రూ.లక్షకు పైగా, కొన్ని చోట్లా రూ.50వేలు బిల్లులు చెల్లించాల్సి ఉంది. బిల్లులు జాప్యంపై పలుమార్లు నిరసనలు, జిల్లా అధికారులు, మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కారం కాలేదు.

పేరుకే క్రీడాప్రాంగణాలు..

ఆయా గ్రామ పంచాయతీల్లో చేపట్టిన క్రీడా ప్రాంగణాల సగటున రూ.1 లక్ష వరకు ఖర్చు చేసినట్లు అధికారులు చెప్తున్నారు. తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీల్లో రూ. లక్ష, కొన్ని చోట్లా రూ.50వేలు వరకు నిర్ణయించారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు పూర్తి చేసినట్లు బోర్డులు పెట్టినా మైదానాల్లో ఆటలు ఆడేందుకు క్రీడా సామగ్రిని ఏర్పాటు చేయలేదు. దీంతో పేరుకే క్రీడామైదానాలు తప్ప, ఆటలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు.


మూడేళ్లుగా వడ్డీలు పెరుగుతున్నాయి..



క్రీడా ప్రాంగణాలు నిర్మించి మూడేళ్లు గడుస్తున్నా, నేటి వరకు బిల్లులు రాలేదు. అధికారులను అడిగితే వస్తాయని సమాధానం చేప్తూ దాట వేస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు చేశాం. వడ్డీలు పెరిగిపోతున్నా అధికారులు స్పందించడం లేదు.

– లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్, మాద్దూరు

ఎంబీలు అయినా.. బిల్లులు రాలే



అధికారులు ఎంబీలు చేసినా ఇంత వరకు బిల్లులు రాలేదు. అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. అధికారుల ఒత్తిడి కారణంగా అప్పులు తెచ్చి క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశాం.

– ఆత్మలింగారెడ్డి, మాజీ సర్పంచ్ కలుకుంట్ల

జిల్లా అధికారులకు నివేదించాం

క్రీడాప్రాంగణాలకు సంబంధించిన పనులు సర్పంచ్‌లు పూర్తి చేశారు. క్రీడా మైదానాల బిల్లులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. పనులు పూర్తి చేసిన జీపీల బిల్లులను జిల్లా అధికారులకు నివేదించాం.

– భాస్కర్, ఎంపీఓ, మానవపాడు

ఆదిశిలా వాసుడికి బంగారు కర్ణాలు వితరణ



మల్దకల్‌లో ఆలయ చైర్మన్‌కు కర్ణాలను అందజేస్తున్న దాతలు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి వారికి గురువారం ధరూరు మండలం మన్నాపురానికి చెందిన శ్యాంరావు దంపతులు రూ.1లక్ష విలువ చేసే బంగారు పూత పూసిన కర్ణాలను వితరణ చేశారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు వారిని శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేషాచారి, మధుసూదనాచారి, ధీరేంద్రదాసు, రవిచారి, అరవిందరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్: ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే విజయుడు గురువారం పరామర్శించారు. అయిజ మండలం తుంకుంట గ్రామానికి చెందిన కృష్ణయ్య గౌడ్ అనారోగ్యంతో కర్నూలులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. వీరితో పాటు నాయకులు ఉన్నారు.

నిరసన చేపడుతాం



అయిజలో నిరసన తెలుపుతున్న పింఛన్ లబ్ధిదారులు

అయిజ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల పింఛన్ సకాలంలో చెల్లించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని పాత బస్టాండ్‌లో వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులతో నిరసన చేపట్టారు. ప్రతినెల సకాలంలో పింఛన్ ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికావల్సి వస్తుందన్నారు.

పేదల ఇళ్లను కూల్చొద్దు



మల్దకల్‌లో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

మల్దకల్: హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చొద్దని బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి రాజు డిమాండ్ చేశారు. గురువారం మల్దకల్‌లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని నేటికి వాటిలో కొన్నింటిని అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి పేద ప్రజలకు అండగా ఉండాలని వారు డిమాండు చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గోవిందు, నరేష్, రాము ఉన్నారు.

హామీ మేరకు విధుల్లోకి తీసుకోవాలి



టోల్‌ప్లాజా వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న టోల్ ఉద్యోగులు

నల్లబ్యాడ్జీలతో టోల్ ఉద్యోగుల నిరసన

అలంపూర్: టోల్ యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు తొలగించిన ఉద్యోగిని విధుల్లోకి తీసుకోవాలని టోల్‌ప్లాజా వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అలంపూర్ చౌరస్తా సమీపంలోని పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో టోల్‌ప్లాజా ఉద్యోగ, కార్మికులు గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. టోల్‌ప్లాజాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి హుస్సేన్ బాషను గత నెల 20న అకారణంగా విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. నెల రోజుల తర్వాత తిరిగి విధుల్లోకి తీసుకుంటామని, యాజమాన్యం విధుల్లోకి తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పీటర్, మద్దయ్య, రాజశేఖర్, గోరకన్న, వెంకట్రాముడు, వెంకటేష్, జయచంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న కృష్ణయ్య

వనపర్తిటౌన్: విద్యార్థులు చదువుతో పాటు న్యాయ విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు డి.కృష్ణయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకుంటే జీవితంలో ఒక్కసారైన ఉపయోపడతాయన్నారు. మహిళలు తమ చట్టాలను తెలుసుకొని ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకోవాలన్నారు. మహిళా చట్టాలు, బాల్యవివాహాలు, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో బాల్యవివాహాలను అరికడతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.రఘు, నసీమా, నీలమ్మ, లోక్అదాలత్ సిబ్బంది ఉన్నారు.

పాదయాత్రలో విశ్రాంత ఉద్యోగి



ఉండవెల్లిలో మాట్లాడుతున్న విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి విజయ్ కుమార్

ఉండవెల్లి: పిల్లలకు పాఠాలు మాత్రమే కాదు, వారి భవిష్యత్ కోసం అందరు ఆలోచించాలని జోగుళాంబ అమ్మవారి ఆలయం నుంచి విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి శివార్చక విజయ్‌కుమార్ బాపు బాటలో సత్యశోధన పాదయత్రలో రెండో రోజు ఉండవెల్లిలో మాట్లాడారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మాట్లాడారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకురావాలంటే ఉపాధ్యాయులదే కీలక పాత్ర ఉంటుందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు దేవన్న, వెంకట్రామయ్య శెట్టి, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యుడికి సన్మానం



అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ఇస్మాయిల్‌ను సత్కరిస్తున్న నాయకులు

అలంపూర్: అలంపూర్ పట్టణంలో రాష్ట్ర టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ఎండీ ఇస్మాయిల్‌ను నాయకులు గురువారం సత్కరించారు. ఈ నెల 2న అలంపూర్‌కు చెందిన ఎండీ ఇస్మాయిల్‌ను రాష్ట్ర టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ టెలికాం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కాంగ్రెస్ నాయకులు ఎండీ ఇస్మాయిల్ నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు గోకారి, రఫీక్, శేఖర్ రెడ్డి, నరసింహ నాయుడు, శ్రీపతి నాయుడు, అశోక్, రమేష్ నాయుడు, షఫీ, హరి, మల్లికార్జున్, లాలు, నరసింహ ఉన్నారు.